# <u>ప్రెస్ నోట్</u>

**మహిళా సంరక్షణ నిఘా రిజిస్టర్ ఆవిష్కరణ**

**మహిళలను వేధించే నిందితుల ప్రవర్తన మీద ఆరు నెలల ప్రత్యేక నిఘా: సీపీ సుధీర్ బాబు ఐపీఎస్**

మహిళలను లైంగిక వేధింపులకు, ఈవ్ టీజింగ్ వంటి వేధింపులకు గురి చేసిన కేసులలో నిందితులు, సదరు మహిళా బాధితులను లేదా ఇతర మహిళను ఎటువంటి వేధింపులకు, భయ భ్రాంతులకు గురిచేయకుండా ఉండేందుకు తీసుకుంటున్న ప్రత్యేక చర్యలలో భాగంగా రాచకొండ కమిషనర్ శ్రీ సుధీర్ బాబు ఐపీఎస్ గారు ఈ రోజు మహిళా సంరక్షణ నిఘా రిజిస్టర్ నేరేడ్ మెట్ లోని రాచకొండ కార్యాలయంలో విడుదల చేశారు.

ఈ కార్యక్రమంలో సీపీ సుధీర్ బాబు ఐపీఎస్ గారు మాట్లాడుతూ.. మహిళలను లైంగిక వేధింపులకు గురి చేసిన నిందితుల నుండి బాధితులకు తదుపరి కక్షపూరిత వేధింపులు, దాడులు వంటివి చేయకుండా ఉండేందుకు వారి ప్రవర్తన మరియు కార్యకలాపాల మీద మహిళా సంరక్షణ నిఘా రిజిస్టర్ ద్వారా ఆరు నెలల పాటు ప్రత్యేక నిఘా పెట్టడం జరుగుతుందన్నారు. ఈ రిజిస్టర్ ద్వారా గతంలో లైంగిక నేరాలకు పాల్పడిన నేరస్తులు మళ్ళీ అలాంటి నేరాలకు, లేదా ఇతర నేరాలకు పాల్పడకుండా నిఘా పెట్టడం జరుగుతుందని తెలిపారు.

సంబంధిత పోలీసు స్టేషన్ హౌస్ అధికారి లేదా సెక్టార్ ఎస్ఐ ల ఆధ్వర్యంలో ఈ రిజిస్టర్ రహస్యంగా నిర్వహించబడుతుందని కమిషనర్ పేర్కొన్నారు. బాధితులకు లేదా వారి కుటుంబ సభ్యులకు ఫోన్ ద్వారా మరియు అవసరమైన పక్షంలో వ్యక్తిగతంగా వారికి అవసరమైన భద్రతాపరమైన తోడ్పాటు అందిస్తారని పేర్కొన్నారు. రాచకొండ పరిధిలో మహిళలు, చిన్నారుల భద్రత కోసం అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని, షీ టీమ్స్ ద్వారా డెకాయ్ ఆపరేషన్లు, ప్రత్యేక అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. మహిళల పట్ల నేరాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో డీసీపీ వుమెన్ సేఫ్టీ ఉషా విశ్వనాథ్, ఏసిపి వెంకటేశం ఇతర అధికారులు పాల్గొన్నారు.


WOMEN'S SAFETY
SURVEILLANCE
REGISTER
Bisleri
BOSCH

